## ఒక శనివారం ముందు
### నాని సరిపోదా శనివారం టీం సర్‌ప్రైజ్




న్యాచురల్ స్టార్ నాని ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ఈ స్టార్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం 'సరిపోదా శనివారం' . నాని 31గా వస్తోన్న ఈ చిత్రానికి వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో గ్యాంగ్‌లీడర్ ఫేం ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మేకర్స్ ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం తాజాగా సర్‌ప్రైజ్ వీడియో ఒకటి షేర్ చేశారు.50 రోజుల్లో ఒక శనివారం ముందు.. థియేటర్లలో మాస్ వైభవానికి నాంది పలుకుదామని షూటింగ్ లొకేషన్ గ్లింప్స్ వీడియోను పంచుకున్నారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. నాని, ప్రియాంకా మోహన్ కాంబోలో గ్యాంగ్‌లీడర్ తర్వాత వస్తున్న రెండో సినిమా ఇది. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్‌తోపాటు ప్రియాంక అరుళ్ మోహన్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ మూవీలో ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తుండగా.. జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై తెరకెక్కిస్తోంది. ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో వస్తుండగా.. ఇతర భాషల్లో టైటిల్‌తో విడుదల కానుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గరం గరం సాంగ్‌ను విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. అంటే సుందరానికి తర్వాత నాని-వివేక్ ఆత్రేయ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.


# ప్రభాస్ కల్కి 2898 ఏడీ కలెక్షన్స్‌కు అదే మైనస్ అయ్యిందా?

ప్రభాస్ నటించిన యూనివర్సల్ చిత్రం కల్కి 2898. దీపికా పదుకునే కథానాయికగా నటించిన ఈ చిత్రంలో ఇండియన్ సినిమా లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ నటించడంతో.. ఈ చిత్రం వాల్యూ మరింత పెరిగింది. 1985లో కల్ట్ క్లాసిక్ గెరాఫ్తార్‌లో కలిసి నటించిన ఈ లెజెండ్ ద్వయం దాదాపు 39 సంవత్సరాల తరువాత ఈ సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. జూన్ 27న విడుదలైన ఈ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన స్పందనతో పాటు బాక్సాఫీస్ బొనాంజా కలెక్షన్లతో దూసుకుపోతుంది.
సైకాలాజికల్, మైథలాజికల్, సోషల్ డ్రామా ఇలా డిఫరెంట్ జానర్‌లను కలిపి ఓ కొత్త ప్రయోగం చేసి సక్సెస్ అయ్యారు. ఈ చిత్రాన్ని దర్శకుడు నాగ్ అశ్విన్. ప్రియాంకదత్, స్వప్నాదత్‌లు దాదాపు 600 కోట్ల వ్యయంతో నిర్మించారు. అయితే ఈ చిత్రానికి వచ్చిన పాజిటివ్ టాక్, బజ్‌ను బట్టి ఈ సినిమా కలెక్షన్లు సునాయసంగా 1000 కోట్లకు పైగా వసూలు చేస్తుందని అంచనా వేశారు. సినిమా రిలిజై దాదాపు రెండు వారాలు దాటింది. ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం 840 కోట్ల గ్రాస్‌కు



చేరుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రం దాదాపు 250 కోట్లకు పైగా గ్రాస్‌ను వసూలు చేసిందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇందులో నైజాంలో 120 కోట్లు, 130 కోట్లు ఏపీలో వసూలు చేసింది.అయితే 'కల్కి 2898' సినిమాకు వచ్చిన బజ్, పాజిటివ్ టాక్, రివ్యూలను బట్టి చూస్తే ఈ చిత్రం ఇంతకంటే ఎక్కువే వసూలు చేయాల్సిందని కొంత మంది అంటున్నారు. దీనికి ముఖ్యకారణం టిక్కెట్ల రేట్లు పెంచడమే అని అంటున్నారు. మల్టీప్లెక్స్‌లో ఈ చిత్రం టిక్కెట్ రేటు 400 రూపాయల నుండి 500 వరకు వుండటంతో చాలా మంది మధ్యతరగతి కుటుంబాలు అంతగా ఆసక్తి చూపలేదని చెబుతున్నారు. కనీసం రెండో వారంలోనైనా టిక్కెట్ల ధర తగ్గించి వుంటే.. ఖచ్చితంగా కలెక్షన్లు మరింత పెరిగేవి అని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.టిక్కెట్ల ధర తమకు అందుబాటులో లేకపోవడంతో మిడిల్‌క్లాస్ ఆడియన్స్ ఓటీటీలో వచ్చినప్పుడు చూద్దాంలే అని థియేటర్లకు వైపు వెళ్లడానికి ఆసక్తి చూపలేదు. కానీ 'కల్కి 2898 సినిమాను థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమా.. ఇలాంటి సినిమాను కూడా టిక్కెట్ల రేట్ల వల్ల ఆడియన్స్ చూడలేకపోవడం కాస్త ఇబ్బందికరమే. సో.. 'కల్కి 2898 సిని మా వసూళ్లకు టిక్కెట్ల ధర పెంపుదల ఎంత అడ్వాంటేజీ అయ్యి ందో.. అంతే మైనస్ అయ్యిందని కొంత మంది కామెంట్స్ చేస్తున్నారు.

## నటుడు సిద్దార్థ్ చేసిన తప్పేంటి ?



చాలా కాలం తరువాత నటుడు సిద్దార్థ్ ఓ భారీ చిత్రంలో నటిస్తున్నాడు అదే 'భారతీయుడు-2' కమల్‌హాసన్ నటించిన విజయవంతమైన చిత్రం 'భారతీయుడు' చిత్రానికి ఇది సీక్వెల్. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సీక్వెల్ ఈ నెల 12న విడుదల కానుంది. అయితే ఈ చిత్ర టీమ్ ఇటీవల హైదరాబాద్‌లో ప్రమోషన్స్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఇందులో భాగంగా జరిగిన మీట్‌ది ప్రెస్‌లో ఒక విలేఖరి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న డ్రగ్స్ క్యాంపెన్స్‌లో మీరు పాల్గొంటున్నారా? సామాజిక బాధ్యతలో మీ పాత్ర ఏమిటి అని అడగ్గా.. "ప్రతి నటుడికి సామాజిక బాధ్యత వుంటుంది. మా బాధ్యత ప్రకారం మేం పనిచేస్తాం. ఏ ముఖ్యమంత్రి అడిగినా మేం చేస్తాం. మేం చెప్పింది చేస్తేనే మీకు మా సహకారం వుంటుందని ఏ సీఎం చెప్పడు "అంటూ స్పందించాడు. ఈ వ్యాఖ్యలు మీడియాలో రకరకాలుగా ప్రచారం జరిగింది. అంతేకాదు ఈ సమాధానం పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా అసంతృప్తిగా వున్నాడని నిర్మాతలకు తెలియడంతో హుటా హుటిన ఆ తప్పును సరిదిద్దుకోవడానికి మళ్లీ సిద్దార్థ్‌తో నిర్మాతలు ఓ వీడియో బైట్‌ను సిద్ధం చేసి మీడియాకు విడుదల చేశారు.భారతీయుడు-2 ప్రెస్‌మీట్‌లో నా మాటల్ని కొంతమంది అపార్థం చేసుకున్నారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డికి నేను పూర్తి సపోర్ట్ అందిస్తాను. ఆయన చేస్తున్న ఇంత మంచి పనికి సహకారం అందించడం మన బాధ్యత. కేవలం ప్రభుత్వాలే కాకుండా అందరూ తమ పిల్లల భవిష్యత్తుని కాపాడుకోవాలి
అని వీడియోలో చెప్పుకొచ్చారు సిద్దార్థ్. అయితే ఈ విషయంలో సిద్దార్థ్ కావాలని ఏ ప్రభుత్వాన్ని, ఎవరిని కించపరచలేదని, ఆ వుద్దేశం కూడా ఆయనకు లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. అయితే ప్రెస్‌మీట్ ముగించుకుని చెన్నై బయలుదేరిన తరువాత ఫ్లైట్ దిగగానే సిద్దార్థ్‌చే ఈ వీడియో బైట్‌ను రికార్డ్ చేసి రిలీజ్ చేసి తమకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త పడ్డారు నిర్మాతలు.

## సందీప్ కిషన్ రెస్టారెంట్‌పై ఫుడ్ సేఫ్టీ
### అధికారులు తనిఖీ.. కేసు నమోదు.!



గత కొన్ని రోజులుగా తెలంగాణలో ఫుడ్ సేఫ్టీ అధికారులు అలర్ట్ అయిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో ఉన్న పలు జిల్లాల్లో రెస్టారెంట్లు, హొటల్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు వరుస తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫుడ్ బాగా లేకపోయిన, నాసిరకం పదార్థాలు వాడుతున్న, మాంసం నిల్వ ఉంచిన, కిచెన్ క్లీన్‌గా లేకున్నా కేసు నమోదు చేసి సీజ్ చేస్తున్నారు. అయితే తాజాగా హైదరాబాద్ ఫుడ్ సేఫ్టీ అధికారులు ఒక టాలీవుడ్ నటుడికి చెందిన రెస్టారెంట్‌ను తనిఖీ చేశారు. ఈ రెస్టరెంట్‌లో వారికి విస్తుపోయే నిజాలు కనిపించాయి.ప్రముఖ టాలీవుడ్ నటుడు సందీప్ కిషన్ సినిమాలతో పాటు ఫుడ్ బిజినెస్‌లోకి ఎంటర్ అయిన విషయం తెలిసిందే. వివాహ భోజనంబు అనే పేరుతో సికింద్రాబాద్‌లో రెస్టారెంట్‌ను నడుపుతున్నాడు. ఈ రెస్టారెంట్‌లో ఆంధ్ర భోజనంతో పాటు తెలంగాణ వంటకాలు చాలా ఫేమస్. అయితే ఈ రెస్టారెంట్‌ను తాజాగా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేశారు.ఇక ఈ తనిఖీల్లో నాసిరకం పదార్థాలను రెస్టారెంట్ యాజమాన్యం వాడుతున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే.. 2022 నాటికి గడువు ముగిసిన 25 కిలోల చిట్టి ముత్యాల రైస్ బ్యాగును అక్కడ గుర్తించినట్లు అధికారులు తెలిపారు. వాటితో పాటు 500 గ్రాముల కొబ్బరి తురుములో సింథటిక్ ఫుడ్ కలర్స్ కలిపినట్లుగా అధికారులు కనుగొన్నారు. ఇక వండేసిన ఫుడ్ ను స్టీల్ గిన్నెలో పెట్టి ఉంచారని. వాటికి సరైన లేబుల్స్ లేవని అధికారులు తెలిపారు.





## టాలీవుడ్ నటుడు అరవింద్ కృష్ణకు అరుదైన గుర్తింపు



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ అరవింద్ కృష్ణ హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నంలో ముందుకెళుతున్నాడు. ఆలస్యం అమృతం, ఇట్స్ మై లవ్ స్టోరీ, ఆంధ్రాపోరీ, ప్రేమమ్, రామారావు ఆన్ డ్యూటీ సినిమాలతో తెలుగులో మంచి ఫాలోయింగ్ తెచ్చుకున్నాడు. సుకు పూర్వజ్ దర్శకత్వంలో ఏ మాస్టర్ పీస్ సినిమా చేస్తున్నాడు అరవింద్ కృష్ణ.వీగన్ లైఫ్ స్టైల్‌తో తరచూ వార్తల్లో నిలిచే అరవింద్ కృష్ణకు అరుదైన గుర్తింపు లభించింది. ఈ యంగ్ టాలెంటెడ్ యాక్టర్ వీగన్ వాయిస్ ఆఫ్ ఇండియా పురస్కారాన్ని అందుకున్నాడు. అరవింద్ కృష్ణ రెండేళ్లుగా వీగనరీ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నాడు. రీసెంట్‌గా ముంబైలో జరిగిన వీగన్ ఇండియా కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నాడు. బాలీవుడ్ భామ జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఆ కాన్‌క్లేవ్‌లో ప్యానలిస్టుగా వ్యవహరించింది. ఈవెంట్‌లో అరవింద్ కృష్ణను వీగన్ వాయిస్ ఆఫ్ ఇండియా పురస్కారంతో సత్కరించారు.ఈ సందర్భంగా అరవింద్ కృష్ణ మాట్లాడుతూ.. వీగనిజమ్ నేను నమ్మే సిద్ధాంతం అన్నాడు. ఈ పురస్కారాన్ని బాధ్యతతో స్వీకరిస్తున్నా. నేను నమ్మిన సిద్ధాంతాన్ని ఇష్టంగా, సమర్థవంతంగా ఆచరించేందుకు, నలుగురికి పంచేందుకు ఈ అవార్డు నాలో బలమైన స్ఫూర్తిని నింపుతోందన్నాడు.

## టాలీవుడ్ ప్రేక్షకులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన 'కంగువ' నిర్మాత



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ . శివ దర్శకత్వం వహిస్తున్నాడు. సూర్య 42 ప్రాజెక్ట్‌గా వస్తోన్న కంగువలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం అక్టోబర్ 10న పపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. కాగా తాజాగా నిర్మాత కేఈ జ్ఞానవేళ్ రాజా ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్ ప్రేక్షకులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.కోలీవుడ్ ప్రేక్షకులు కానీ మీడియా కానీ తెలుగు హీరోలను హీరోలు లాగానే చూస్తారు. కానీ తెలుగు ప్రేక్షకులు తమిళ హీరోలను మాత్రం మా హీరోలుగా చూస్తారు. రజినీ కాంత్, కమల్ హాసన్, సూర్య, కార్తీ, విక్రమ్, విజయ్ దళపతి, విజయ్ సేతుపతి తదితర హీరోలందరని తెలుగులో మన హీరోలు అని ఓన్ చేసుకుంటారు. అది చాలా నచ్చుతుంది. అందుకే తెలుగు ప్రేక్షకులకు మిగత ప్రేక్షకులకు చాలా తేడా కనిపిస్తుందని చెప్పుకొచ్చాడు.కంగువను స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. 10 భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com